నిజాం రైల్వే వ్యవస్థకు ప్రధాన కేంద్రం.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్

నవంబర్ 20 తరువాయి

135. జెండా బాలాజీ గురించి కింది వాక్యాలను పరిశీలించండి.
1. ఈ బాలాజీ దేవాలయం నిజామాబాద్‌లో కలదు
2. ఈ జాతర 16 రోజుల పాటు జరుగుతుంది
3. వినాయక చవితి సందర్భంగా 6 రోజుల ముందు తిరుమల తిరుపతి నుంచి ప్రతి సంవత్సరం జెండాను ఆలయానికి తీసుకొని వచ్చి ఈ బాలాజీ మందిరంలో ఉంచడం వల్ల ఈ ఆలయం జెండా బాలాజీ స్వామి జాతరగా ప్రసిద్ధి చెందింది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3 సరైనవి
జవాబు : బి

వివరణ : జెండా బాలాజీ జాతర
- ఈ బాలాజీ దేవాలయం నిజామాబాద్‌లో ఉంది. వినాయక చవితి సందర్భంగా 5 రోజుల ముందు తిరుమలతిరుపతి నుంచి ప్రతి సంవత్సరం జెండాను ఆలయానికి తీసుకొచ్చి ఈ బాలాజీ మందిరంలో ఉంచడం వల్ల ఈ ఆలయం జెండా బాలాజీ స్వామి జాతరగా ప్రసిద్ధి చెందింది. ఈ జాతర 15 రోజుల పాటు జరుగుతుంది. జెండాను తీసుకురావడంతో జాతర ప్రారంభమవుతుంది. గణేశ్ నిమజ్జనం మరుసటి రోజు ఈ జాతర ముగుస్తుంది.

136. చిలుకూరు బాలాజీ గురించి కింది వాక్యాలను పరిశీలించండి.
1. ఈ దేవాలయం 'వీసా గాడ్', ద్వితీయ తిరుపతిగా పేరు గాంచింది.
2. ఈ దేవాలయం హుండీ లేని దేవాలయంగా కానుకలు స్వీకరించని దేవాలయంగా ప్రసిద్ధి చెందింది
3. చిలుకూరు బాలాజీ దేవస్థానం వాక్ అనే ధార్మిక మాసపత్రికను ప్రచురిస్తున్నారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2, 3 సరైనవి బి) 3 సరైనది
సి) 2, 3 సరైనవి డి) 1, 2 సరైనవి
జవాబు : సి

వివరణ : ఈ దేవాలయం వీసా గాడ్, ద్వితీయ తిరుపతిగా పేరు గాంచింది. ఈ దేవాలయం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామంలో ఉంది. ఈ దేవాలయం హుండీ లేని దేవాలయంగా కానుకలు స్వీకరించని దేవాలయంగా ప్రసిద్ధి చెందింది. భక్తులు 11 ప్రదక్షిణలు చేసి కోరికలు నెరవేరితే 108 ప్రదక్షిణలు చేసేవారని, దీనిపై 'వాల్ స్ట్రీట్ జనరల్' ఒక ఆర్టికల్‌ను కూడా వెలువరించింది. చిలుకూరు బాలాజీ దేవస్థానం వాక్ అనే ధార్మిక మాసపత్రికను ప్రచురిస్తున్నారు.

137. తెలంగాణ ప్రజల వేషధారణ గురించి కింది వాక్యాలను పరిశీలించండి.
1. యాదవ మహిళలు చీర కొంగును ఎడమవైపు ధరించే సంప్రదాయం నేటికీ కొనసాగుతుంది
2. గిరిజనుల వేషధారణ చాలా భిన్నంగా ఉంటుంది. వారు మోచేయి వరకు తెల్లటి గాజులు ధరిస్తారు. ముక్కుకు పెద్ద ముక్కెర, కాళ్లకు కడియాలు, చెవులకు పెద్ద కమ్మలు, మోచేతిపైన వెండి కడియం ధరిస్తారు



పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : బి

వివరణ : తెలంగాణ ప్రజల వేషధారణ (వస్త్రధారణ)
– తెలంగాణ ప్రజల వస్త్రధారణ ఇతర ప్రాంతాల వారితో పోలిస్తే కొంత భిన్నంగా ఉంటుంది. వస్త్రధారణ ముఖ్యంగా కులాలు, మతాలను బట్టి విభిన్నంగా ఉంటుంది. అయితే ఇందులో కాలానుగుణంగా చాలా మార్పులు జరుగుతున్నాయి. 'తెలంగాణ జనజీవన సంస్కృతికి ప్రతీకగా వేషధారణ కనిపిస్తుంది.' పల్లె ప్రజల జీవిత చిత్రాన్ని వేషధారణ ప్రతిబింబిస్తుంది. యువతులు లంగావోణీ ధరించేవారు. ఆధునికత ప్రభావంతో ఈరోజుల్లో పంజాబీ డ్రెస్సులు, జీన్స్, షర్ట్స్, టీషర్ట్స్ ధరిస్తున్నారు. వివాహిత స్త్రీలు సాధారణంగా చీర కట్టుకుంటారు. ముసలివారు చీర కట్టుకున్నప్పటికీ గోచీ పెట్టుకుంటారు. మధ్య వయస్సు పురుషులు అంగీ (చొక్కా), ప్యాంట్ ధరిస్తారు. ముసలివారు దోవతీ, గోచీ పెట్టుకుంటారు. గిరిజనుల వేషధారణ చాలా భిన్నంగా ఉంటుంది. వారు మోచేయి వరకు తెల్లటి గాజులు ధరిస్తారు. ముక్కుకు పెద్ద ముక్కెర, కాళ్లకు కడియాలు ధరిస్తారు.

138. కింది వాక్యాలను పరిశీలించండి.
1. **గోళీల ఆట** : మూరెడు పొడవు ఉంటే కట్టెను గోనె అని, జానెడు పొడవున్న కట్టెను సిర్ర అని అంటారు
2. **సిర్రగోనె** : సీసం గోళీలతో ఈ ఆటను రకరకాలుగా ఆడతారు. గుండంలో పెట్టి గురి చూసి కొట్టే పద్ధతి ఒకటి, త్రిభుజం గీసి అందులో గోళీలు ఉంచి బొటనవేలును భూమికి ఆనించి చూపుడు వేలుతోగానీ, మధ్య వేలుతోగానీ త్రిభుజంలోని గోళీలను కొట్టే పద్ధతి మరోటి. అదేవిధంగా గోళీలతో బద్ది ఆటకూడా ఆడతారు.

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది
బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు **జవాబు : డి**

వివరణ : సిర్రగోనె – మూరెడు పొడవున్న కట్టెను గోనె అంటారు. జానెడు పొడవున్న కట్టెను సిర్ర అని అంటారు. చిర్రను భూమిపై ఉంచి సిర్ర గోనె సహాయంతో పైకి ఎగరేసి కొడతారు. అలా కొట్టిన వాళ్లందరిలో ఎవరి సిర్ర అయితే తక్కువ దూరం పోతుందో వారు ఓడినట్లు. ఓడిపోయినవారు మిగతా వారందరూ కొట్టిన దూరం నుంచి సిర్రను విసరాలి. అలా విసిరిన సిర్ర గోనెకు తాకాలి లేకుంటే విజేతలు మళ్లీ కొడతారు. మొత్తంగా గోనెకు గురిచూసి కొట్టే పద్ధతి ఒకటి, త్రిభుజం గీసి అందులో గోళీలు ఉంచి బొటనవేలును భూమికి ఆనించి చూపుడు వేలుతోగానీ, మధ్యవేలుతోగానీ త్రిభుజంలోని గోళీలను కొట్టే పద్ధతి ఇంకొకటి. అదేవిధంగా గోళీలతో బద్ది ఆట కూడా ఆడతారు. భూమిపై చిన్న గుంతతవ్వి , ఆ గుంతకు కొంత దూరంలో ఒక గీత గీస్తారు. ఆ గీత వెనక ఉండి గోళీలను బద్దీ వైపు విసురుతారు. అప్పుడు ఎన్ని గోళీలు బద్దిల పడతాయో అవి వారు గెల్చుకున్నట్టు. గోళీలాటలో అనేక రకాలు కూడా ఉన్నాయి.

139. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ గురించి కింది వాక్యాలను పరిశీలించండి.
1. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ 5వ నిజాం మీర్ మెహబూబ్ అలీఖాన్ కాలంలో 'సికింద్రాబాద్ రైల్వేస్టేషన్' నిర్మించాలనే ప్రతిపాదన రావడం జరిగింది
2. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో 1992లో పూర్తి విద్యుద్దీకరణ చేయడం జరిగింది
3. 1916లో కాచీగూడ రైల్వేస్టేషన్ ప్రారంభమయ్యేంత వరకు నిజాం రైల్వే వ్యవస్థకు ప్రధాన కేంద్రంగా కొనసాగింది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవి బి) 3 సరైనది
సి) 2, 3 సరైనవి
డి) 1, 2, 3 సరైనవి **జవాబు : బి**

వివరణ : సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ 6వ నిజాం మీర్ మొహబూబ్ అలీఖాన్ కాలంలో 'సికింద్రాబాద్ రైల్వేస్టేషన్'ను నిర్మించాలనే ప్రతిపాదన రావడం జరిగింది. దీంతో 1870లో 'నిజాం రైల్వేస్' అనే ప్రైవేట్ సంస్థను స్థాపించారు. 1874, అక్టోబర్ 8న హైదరాబాద్‌లోని 'వాడి–సికింద్రాబాద్'ల మధ్య ప్రజల సౌకర్యార్థం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను నిర్మించారు. తదనంతర కాలంలో 6వ నిజాం మీర్ మెహబూబ్ అలీఖాన్ నిజాం రైల్వేస్‌ను స్వాధీనపరుచుకొని 1879లో 'నిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే' పేరుతో స్థాపించాడు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో 1993లో పూర్తి విద్యుద్దీకరణ చేయడం జరిగింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఐఎస్‌వో 9001 సర్టిఫైడ్ స్టేషన్‌గా గుర్తింపు పొందింది. ఇక్కడ ప్లాట్‌ఫాంల సంఖ్య 10. దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కేంద్రం – సికింద్రాబాద్. ఇది 1916లో కాచీగూడ రైల్వేస్టేషన్ ప్రారంభమయ్యేంత వరకు నిజాం రైల్వే వ్యవస్థకు ప్రధాన కేంద్రంగా కొనసాగింది.

140. కింది వాటిలో ఏ రోజును ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కమిటీ అనే ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది?
ఎ) 1969, ఏప్రిల్ 11
బి) 1969, ఏప్రిల్ 13
సి) 1969, ఏప్రిల్ 25
డి) 1973, ఏప్రిల్ 25 **జవాబు : సి**

వివరణ : 1969, ఏప్రిల్ 25న ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కమిటీ అనే ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన తెలంగాణ అభివృద్ధి 8 పాయింట్ల ఫార్ములాను అమలు చేసింది.
పీఠాధిపతి – ముఖ్యమంత్రి
సభ్యులు
వెంకట్రామన్ (ప్రణాళిక సంఘం సభ్యుడు)
జే చొక్కారావు (ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు)
వీబీ రాజు (రెవెన్యూ మంత్రి)
ఇతర తెలంగాణ మంత్రులు : జేవీ నర్సింగరావు, గురుమూర్తి, పీవీ నర్సింహారావు, కేవీ నారాయణ రెడ్డి, ఎండీ ఇబ్రహీం, అరిగే రామస్వామి
కార్యదర్శి : ప్రణాళికా సంఘం కార్యదర్శి, పంచాయతీరాజ్
కమిటీ విధులు : పంచవర్ష ప్రణాళికలో తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేక పథకాలు, కార్యక్రమాలు
- ప్రాజెక్టుల కోసం ఆర్థిక, నిర్దిష్ట లక్ష్యాలను నిర్ణయించండి.
- పథకాల అమలు తీరును సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తుంది

141. కింది వాటిలో సరైనది గుర్తించండి.
నిశ్చితం (ఎ) : మహిష పండుగ – దీపావళి తరువాత మూడు రోజులకు అత్యంత వైభవంగా జరుపుకొనే పండుగ ఇది
కారణం (ఆర్) : మహిష పండుగ యమధర్మరాజు వాహనమైన దున్నపోతును శుభ్రంగా కడిగి గజ్జెలు, గంటలు కట్టి అలంకరించి ఊరేగిస్తారు
ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, కానీ (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం
జవాబు : బి

వివరణ :
- **మహిష పండుగ** : దీపావళి తరువాత మూడు రోజులకు అత్యంత వైభవంగా జరుపుకొనే పండుగ ఇది.
- యమధర్మరాజు వాహనమైన దున్నపోతును శుభ్రంగా కడిగి గజ్జెలు, గంటలు కట్టి అలంకరించి ఊరేగిస్తారు. ఈ పండుగ జరుపుకోవడం వల్ల యమగండాలు, అకాలమృత్యువు భయముండదని ప్రజల విశ్వాసం. ప్రధానంగా యాదవులు జరుపుకొనే మహిష పండుగను వ్యవహారికంగా సదర్ అని అంటారు.

గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

142. కింది వాక్యాలను పరిశీలించండి.
1. కొత్తకొండ కోరమీసాల స్వామి (జనగామ) జిల్లాలోని భీమదేవర పల్లి మండలంలో ఉన్న కొత్తకొండ కోరమీసాల స్వామి దేవాలయం ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధి చెందిన వీరభద్రుని క్షేత్రం
2. సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయం (కరీంనగర్ జిల్లా) : ఆ జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో వెలసిన క్షీరగిరి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రం ప్రసిద్ధి చెందింది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : డి

వివరణ : కొత్తకొండ కోరమీసాల స్వామి (జనగామ) జిల్లాలోని భీమదేవరపల్లి మండలంలో ఉన్న కొత్తకొండ కోరమీసాలస్వామి దేవాలయం ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధ వీరభద్రుని క్షేత్రం. ఇక్కడ వీరభద్రస్వామి లింగరూపంలో కాకుండా అర్చామూర్తిగా కోరమీసాలతో వెలిశాడు. ప్రస్తుతం దర్శనమిస్తున్న స్వామివారి దేవాలయం 400 సంవత్సరాల క్రితం నిర్మించారు. సంతానం లేనివారు కొత్తకొండ వీరభద్రుడికి కోరమీసాలు సమర్పించుకుంటే పిల్లలు పుడతారని భక్తుల విశ్వాసం.
- సంక్రాంతి సందర్భంగా ఈ క్షేత్రంలో నిర్వహించే ఉత్సవాలు వీక్షించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు. సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం: జనగామ జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో వెలసిన క్షీరగిరి పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రం ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శివుడు సోమేశ్వరస్వామిగా, విష్ణువు లక్ష్మీనరసింహస్వామిగా స్వయంభూలై రెండు పర్వత గుహల్లో కొలువై శివ–కేశవ భేదం లేదని ప్రబోధించారు. శివపంచాయతన క్షేత్రమైన ఈ ఆలయ గుహల నుంచి ఓంకార ప్రణవం వినిపిస్తుంది. ఈ క్షేత్ర సందర్శన వల్ల త్రిసప్త పూర్వజాలతో కూడిన మోక్షం లభిస్తుందని పండితులు విశ్వసిస్తారు. ప్రతిసంవత్సరం శ్రావణ మాసం, కార్తీక మాసం, మహాశివరాత్రి పర్వదినాల్లో సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారు.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

సీఈఎల్‌లో...

మినీరత్న కంపెనీ సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (సీఈఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 19
- **పోస్టులు:** జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్
- **అర్హతలు**, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 22
- **వెబ్‌సైట్:** www.celindia.co.in

దక్షిణ మధ్య రైల్వేలో...

సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వేలో స్పోర్ట్స్ అండ్ గైడ్స్ కోటాలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 14
- **పోస్టులు:** గ్రూప్ సీ, గ్రూప్ డీ
- **అర్హతలు:** ఇంటర్, సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 22
- **వెబ్‌సైట్:** www.scr.indianrailways.gov.in

బామర్ లారీలో....

మినీరత్న కంపెనీ బామర్ లారీ అండ్ కంపెనీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 19
- **పోస్టులు:** సీనియర్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, జూనియర్ ఆఫీసర్
- **విభాగాలు:** ఆపరేషన్స్, హెచ్‌ఆర్, అడ్మినిస్ట్రేషన్, సేల్స్, ఐటీ, మార్కెటింగ్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 6
- **వెబ్‌సైట్:** https://www.balmerlawrie.com

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- కరెంట్ అఫైర్స్

కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

'తెలంగాణ సాయుధ పోరాట పిత' అని ఎవరిని పిలుస్తారు?

గ్రూప్స్ ప్రత్యేకం
చరిత్ర బిట్స్

నవంబర్ 13 తరువాయి

450. 1976, ఫిబ్రవరి 6న 'తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్' పార్టీ ఎవరి అధ్యక్షతన ప్రారంభమయ్యింది?
1. కొండా లక్ష్మణ్ బాపూజీ
2. నూకల రామచంద్రారెడ్డి
3. వి.బి. రాజు 4. అచ్యుతరెడ్డి

451. 1976 తెలంగాణ ఉద్యమంలో ప్రధానమైన తేదీలను వాటి ప్రాధాన్యతలను జతపరచండి.
1. తెలంగాణ వంచన దినం — ఎ. 1969, ఏప్రిల్ 22
2. తెలంగాణ మృతవీరుల దినం — బి. 1969, మే 17
3. తెలంగాణ మహిళల దినం — సి. 1969, జూన్ 17
4. తెలంగాన విమోచన దినం — డి. 1969, జూలై 5
1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
4. 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

452. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేయాలని కోరిన తొలి రాజకీయ పార్టీ?
1. కాంగ్రెస్ 2. కమ్యూనిస్ట్
3. స్వతంత్ర పార్టీ 4. సోషలిస్ట్

453. సరైన జవాబును గుర్తించండి.
ప్రతిపాదన(ఎ): తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు రెండు వర్గాలుగా చీలిపోయారు
కారణం(ఆర్): ప్రత్యేక తెలంగాణ కోరే విద్యార్థులు సపరేటిస్ట్స్‌గా, తెలంగాణ రక్షణల అమలుకే పరిమితమై, రాష్ట్రం సమైక్యంగా ఉండాలని కోరే విద్యార్థులు ఒక వర్గంగా ఉద్యమాలు నడిపారు
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్)(ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

454. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం (ఎస్‌ఆర్‌సీ) వాదనంతా విశాలాంధ్రకు అనుకూలంగా ఉంటే సదరు సంఘం తీర్పు మాత్రం ప్రత్యేక తెలంగాణకు అనుకూలంగా ఉంది అని వ్యాఖ్యానించింది ఎవరు?
1. అయ్యదేవర కాళేశ్వరరావు
2. తెన్నేటి విశ్వనాథం
3. బెజవాడ గోపాలరెడ్డి
4. ఆంధ్ర పత్రిక

455. సరైన జవాబును గుర్తించండి.
ప్రతిపాదన (ఎ): తెలంగాణ ప్రాంతీయ మండలిని ఏర్పాటు చేసి తెలంగాణ వారికి రక్షణలు కల్పిస్తామని పెద్దమనుషుల ఒప్పందం హామీ ఇచ్చినప్పటికీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేనాటికి తెలంగాణ ప్రాంతీయ మండలిని తెలంగాణ ప్రాంతీయ కమిటీగా మార్చి అధికారులు కుదించారు
కారణం (ఆర్): రాష్ట్రాల పునర్విభజన కమిషన్ సిఫారసుల మేరకు ఏడో రాజ్యాంగ సవరణ చట్టం ఆంధ్రప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలకు ప్రాంతీయ కమిటీలను ప్రతిపాదించింది
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

456. చిన్న రాష్ట్రాల ఏర్పాటుపై అంబేద్కర్ అభిప్రాయాల్లో సరైన దాన్ని/ వాటిని గుర్తించండి.
1. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సమర్థనీయమే. అయితే ఒక ప్రాంతం వారికి నష్టం జరిగే అవకాశం ఉంటే ఒకే భాషకు చెందిన వారితో రెండు లేదా అంతే కంటే ఎక్కువ రాష్ట్రాలు ఏర్పాటు చేయవచ్చు
2. చిన్న రాష్ట్రాల ఏర్పాటు వల్ల మెజారిటీ ప్రజలు లేదా వర్గాల నుంచి బలహీన మైనార్టీ వర్గాలకు రక్షణ లభిస్తుంది
3. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు రాష్ట్రాల స్వరూప, స్వభావాల్లో సమతుల్యతను ముఖ్యమైన పరపతి (పారామీటర్)గా తీసుకోవాలి
1. 1 2. 2
3. 1, 2 4. 1, 2, 3

457. నాటి (1954) హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడైన స్వామి రామానంద తీర్థ ఏ ప్రాంత నాయకుడు?
1. ఆంధ్ర 2. రాయలసీమ
3. తెలంగాణ 4. మరాఠా

458. 1952, సెప్టెంబర్ 3,4 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన పోలీసు కాల్పులపై విచారణ జరపడానికి ఎవరి ఆధ్వర్యంలో న్యాయ విచారణ సంఘాన్ని నియమించారు?
1. జస్టిస్ కైలాస్‌నాథ్ వాంఛూ
2. జస్టిస్ ఎస్.కె. ధార్
3. జస్టిస్ పింగళి జగన్మోహనరెడ్డి
3. ఎవరూ కాదు

459. తెలంగాణ ప్రజల పట్ల ఆంధ్ర అధికారుల చెడు ప్రవర్తన వల్లే ముల్కీ అల్లర్లు ఉధృతమయ్యాయని పింగళి జగన్మోహన్‌రెడ్డి తాను రాసిన ఏ పుస్తకంలో అభిప్రాయపడ్డారు?
1. థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్
2. ది జుడీషియరీ ఐ సర్వ్‌డ్
3. పరిణామాలు– పర్యవసానాలు
4. వీర తెలంగాణ

460. తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ వ్యక్తులు వారి బిరుదులను జతపరచండి.
1. తెలంగాణ శివాజీ — ఎ. భూపతి కృష్ణమూర్తి
2. తెలంగాణ సాయుధ పోరాట పిత — బి. బొమ్మకంటి
3. తెలంగాణ పటేల్ — సి. రావి నారాయణ రెడ్డి
4. తెలంగాణ గాంధీ — డి. సర్వాయి పాపన్న
1. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ 2. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3. 1–సి, 2–డి, 3–ఎ, 4–బి 4. 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

461. హైదరాబాద్ రాజ్యం విలీనం తర్వాత తెలంగాణ జె.ఎస్. చౌదరి మిలటరీ పాలనలో కమ్యూనిస్టులు, ముస్లింలపై దాడుల వల్ల నెలకొన్న పరిస్థితులను అధ్యయనం చేయడానికి నాటి ప్రధాని నెహ్రూ నియమించిన కమిటీ?
1. జేవీపీ కమిటీ 2. యూఎన్ దేబర్ కమిటీ
3. పండిట్ సుందర్‌లాల్ కమిటీ 4. ఎ.డి. గోర్వాలా కమిటీ

462. కమిటీలు, ఏర్పాటు చేసిన సంవత్సరాలను జత చేయండి.
1. ఎ.డి. గోర్వాలా కమిటీ — ఎ. 1950
2. పి.జగన్మోహనరెడ్డి కమిటీ — బి. 1952
3. జె.వి.పి. కమిటీ — సి. 1948
4. తెలంగాణ ప్రాంతీయ కమిటీ — డి. 1958
1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–సి, 2–డి, 3–ఎ, 4–బి 4. 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

463. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.ఎం. సిక్రి నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ఫుల్ బెంచ్ 1972, అక్టోబర్ 3న ఎవరి కేసులో 'ముల్కీ నిబంధనలు రాజ్యాంగబద్ధమైనవే' అని తీర్పు ఇచ్చింది?
1. డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ వర్సెస్ వి. వెంకటరెడ్డి కేసు
2. మినిస్ట్రీ ఆఫ్ ఇరిగేషన్ వర్సెస్ టీఎన్‌జీవో యూనియన్ కేసు
3. ఎ.వి.ఎస్. నరసింహారావు వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసు
4. కె.రామకృష్ణా రెడ్డి వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసు

464. స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో ఉన్న ఉద్యోగ రంగానికి సంబంధించి పలు చట్టాలను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టం ఏది?
1. ఎంప్లాయ్‌మెంట్ రెగ్యులేషన్ యాక్ట్–1958
2. పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ యాక్ట్– 1957
3. జనరల్ రిక్రూట్‌మెంట్ యాక్ట్–1955 4. ఏదీ కాదు

465. తెలంగాణలోని ముల్కీ నిబంధనలను అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్టం–1957లోని ఏ సెక్షన్‌లో ముల్కీ అంశాలు చేర్చారు
1. సెక్షన్–1 2. సెక్షన్–2
3. సెక్షన్–3 4. సెక్షన్–4

466. సరైన జవాబును గుర్తించండి.
ప్రతిపాదన(ఎ): తెలంగాణలో పుట్టి పెరిగినవారినే ముల్కీలుగా పరిగణించడం భావ్యం కాదు. ఇతర ప్రాంతాల నుంచి తెలంగాణ వచ్చి స్థిరపడిన వారిని కూడా ముల్కీలుగా పరిగణించాలని 1973, ఫిబ్రవరి 17న హైకోర్టు తీర్పు ఇచ్చింది
కారణం (ఆర్): ఆంధ్ర ప్రాంత నాన్ గెజిటెడ్ ఉద్యోగులు కొంత మంది 1972, డిసెంబర్‌లో 'ముల్కీ' పదాన్ని నిర్వచించమని హైకోర్టును ఆశ్రయించారు
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

467. సరైన జవాబును గుర్తించండి.
ప్రతిపాదన (ఎ): 1956, ఫిబ్రవరి 20న ఢిల్లీలోని హైదరాబాద్ గెస్ట్‌హౌస్‌లో ఆంధ్ర, తెలంగాణ నాయకుల మధ్య పెద్ద మనుషుల ఒప్పందం జరిగింది
కారణం (ఆర్): ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల విలీనంపై చర్చించేందుకు, విశాలాంధ్ర ఏర్పాటు విషయంలో తెలంగాణ ప్రజల భయాందోళనలను పోగొట్టి, అనుమానాలను నివృత్తి చేయడానికి, తెలంగాణ వారికి కొన్ని ప్రత్యేక రక్షణలు కల్పించే ఉద్దేశంతో ఇరు ప్రాంతాల నాయకులు 1956లో ఢిల్లీలో సమావేశమయ్యారు
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

468. సరైన జవాబును గుర్తించండి.
ప్రతిపాదన(ఎ): 1973లో కేంద్రం ఆరు సూత్రాల పథకం ప్రకటించడంతో తెలంగాణకు ఉన్న రక్షణలన్నీ రద్దయిపోయాయి. ఈ పథకం ప్రకారం రాష్ట్రం మొత్తంలో ఎక్కడి ఉద్యోగాలు అక్కడి స్థానికులకు ఇవ్వాలనే కొత్త సూత్రం అమల్లోకి వచ్చింది
కారణం (ఆర్): 1972లో సుప్రీంకోర్టు ముల్కీ నిబంధనలు రాజ్యాంగబద్ధమే అని తీర్పు ఇచ్చింది. దీంతో అటు ఆంధ్రాలో ఆందోళన ఆరంభమయ్యింది. ముల్కీ నిబంధనలు కొనసాగితే తమకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఇవ్వాలనే డిమాండ్ పుట్టుకొచ్చింది. ఈ సమస్యకు పరిష్కారంగా కేంద్రం 6 సూత్రాల పథకం తీసుకొచ్చింది.
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

469. సరైన వ్యాఖ్య/ వ్యాఖ్యలను గుర్తించండి.
1. ఆరు సూత్రాల అమలు కోసం రాజ్యాంగాన్ని సవరించి (32వ సవరణ) 371 (డి)ని అమల్లోకి తెచ్చారు. దీని ఆధారంగా రాష్ట్రపతి స్థానిక రిజర్వేషన్లను కల్పిస్తూ 1975లో ఉత్తర్వులిచ్చారు. వీటినే రాష్ట్రపతి ఉత్తర్వులు అంటారు.
2. రాష్ట్రపతి ఉత్తర్వులు కూడా సరిగా అమలు కాలేదంటూ తెలంగాణలో అసంతృప్తి వ్యక్తమయ్యింది. 1985 నాటికి తెలంగాణ ఎన్జీవోలు ఆందోళన చేశాయి. దీంతో ప్రభుత్వం జయ భారత్ రెడ్డి కమిటీ వేసింది
3. ఈ కమిటీ తెలంగాణలో సుమారు 50 వేల మంది ప్రాంతేతరులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నారని గుర్తించింది. వీరందరిని వెనక్కి పంపడానికి నాటి రాష్ట్ర ప్రభుత్వం 610 జీవో తెచ్చింది. ఈ ఆదేశం కూడా అమలు కాలేదు
1. 1 2. 2
3. 1, 2, 3 4. 1, 2

470. 'విశాలాంధ్ర ఆలోచనల వెనుక దురాక్రమణోద్దేశ ప్రేరిత సామ్రాజ్యవాద తత్వం దాగి ఉంది' అని వ్యాఖ్యానించినవారు?
1. సర్దార్ వల్లభాయ్ పటేల్
2. జవహర్‌లాల్ నెహ్రూ
3. అంబేద్కర్
4. గోవింద్ వల్లభ్ పంత్

సమాధానాలు

450. 3	451. 1	452. 3
453. 1	454. 2	455. 2
456. 4	457. 4	458. 3
459. 2	460. 1	461. 3
462. 1	463. 1	464. 2
465. 3	466. 1	467. 1
468. 1	469. 3	470. 2

సత్యప్రకాశ్
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్